1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | శనివారం | నవంబర్ 25,2023 | www.navatelangana.com



బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ వనపర్తి

జిల్లా కేంద్రానికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి, జిల్లా మత్య కార డైరెక్టర్ పుట్ట బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ ముదిరాజు, నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో చిన్న మందడి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రవి ముదిరాజ్ తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ నుండి శుక్రవారం మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వేరు వేరుగా పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి ని చూసి జరుగబోయే అభివృద్ధి లో భాగస్వాములు కావాలని పార్టీలోకి చేరడం జరిగిందని వారు వివరించారు. పాత కొత్త నాయకులు కలిసి కట్టుగా పని చేసి విజయంలో భాగస్వాములు కావాలని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. పార్టీలో పని చేసే వారికి ఎల్లపుడు సముచిత న్యాయం ఉంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గ్రంధాలయ చైర్మన్ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, పార్టీలో చేరిన వారు వార్డు మెంబర్ రాఘవేందర్, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఉత్తర,దక్షిణ తెలంగాణ బస్సుయాత్ర

- ప్రభుత్వ వ్యతిరేకంగా విద్యార్థి యువజన చార్జీషీట్
- పీహెడి చేసి రోడ్డుపై ఉన్న జీవితాలు
- విద్యకు నిధులు తగ్గించడంపై ఆగ్రహం
- ఉత్తర దక్షిణ తెలంగాణలో విద్యార్థుల బస్సుయాత్ర
- ఉద్యోగాలు కల్పించే వరకు ఉద్యమాలు ఆపం
- దక్షిణ ఉత్తర తెలంగాణ బస్సుయాత్రలో ఇంద్రనాయక్, కోఆర్టీనేటర్ బస్సు యాత్ర



తెలంగాణ కోసం మేము ప్రాణాలు ఫణంగా పెట్టి రాష్ట్ర సాధనలో ముందున్నాం.విద్యా ఉద్యోగాల కోసం తెచ్చుకున్న తెలంగాణ యువతకు ఒరిగింది శూన్యం.మెరుగైన విద్య కోసం బడ్జెట్‌లో నిధులు కెటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం నిధులను ఏటా తగ్గిస్తూ వస్తోంది.నిరుద్యోగబృతి ఇస్తామని నమ్మ బలికిన పాలకులు ఆ ఊసే ఎత్తడం లేదు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో ఉద్యోగికి 1.74,928 రూపాయలు బాకీ పడ్డారు. ఇచ్చిన మాట తప్పిన పాల వర్గాలు, ప్రభుత్వం చార్జీ షీట్ వేసేందుకే బస్సు యాత్ర చేస్తున్నామని విద్యార్థులు, యువజనులు చెబుతున్నారు. విద్యార్థుల బంగారు బవిష్యతు కోసం విద్యారంగానికి అధిక నిధులు కెటాయిస్తామని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది. నిధులు పెంచకపోగా ఏటా బడ్జెట్ తగ్గిస్తూ.. వస్తోంది. 2014-15లో రాష్ట్ర బడ్జెట్‌లో 10.89 శాతం విద్యకు కెటాయించగా 2015-16లో 9.68 శాతం, 2016-17లో 8.23 శాతానికి 2023-24లో 7.6 శాతానికి తగ్గించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పిన పాలకులు ఒక తరగతి గదిని కూడా నిర్మించలేదు.ప్రతి ఇంటికి ఉద్యోగం అని నమ్మబలికి పాలకులు ఆదిశగా అడుగులు వేయడం లేదు. తెలంగాణలో బిస్వాల్ కమిటి నివేదిక ప్రకారం 40 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నివేదిక ఇచ్చింది. కేవలం 60 శాతం సిబ్బందితో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మిగతా 2 పేజీలో..

వామపక్ష,లౌకిక శక్తులను గెలిపించండి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మతోన్మాద బీజేపీని ఓడించి, సీపీఐ(ఎం) వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ ప్రజలకు పిలుపునిచ్చారు, శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశాశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాం గాన్ని, లౌకికతత్వాన్ని ధ్వంసం చేసి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీని ఓడించాలన్నారు. అదేవిధంగా దాని మిత్రపక్షలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేద ప్రజల పై భారాలు మోపుతున్న బీజేపీని ఓడించాలని కోరారు.బీజేపీ పాలనలో సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు విపరీతంగా పెరిగాయని దీని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు తగ్గాయని ఆవేదన వ్యక్తంచేశారు.అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రిని చేస్తాం అంటున్న బీజేపీ, ఎందుకు కులగణన చేయడం లేదో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు సృష్టించి ప్రజల భావోద్వేగాలతో చెలగాటం ఆడుతున్న బీజేపీ అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు.దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకొని తమకు మద్దతు ఇవ్వని తమ వెంట నడవని రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న బీజేపీ కి ఎందుకు ఓటయ్యాలని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తుల కు అప్పజెప్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్నందుకు బీజేపీకి ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు.రాష్ట్రంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్న 19 నియోజకవర్గలలో సీపీఐ(ఎం)ను గెలిపించి శాసన సభలకు పంపాలని కోరారు. విచ్చలవిడిగా వస్తున్న మద్యం ధన ప్రవాహాన్ని తట్టుకొని ప్రజా సమస్యలే అజెండాగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కమ్యూనిస్టులు లేని చట్టసభలు ఉహించలేమన్నారు.తాము పోటీ చేస్తున్న చోట తమను గెలిపించి మిగతా నియోజకవర్గలలో బీజేపీని దాని మిత్రపక్షలను ఓడించే శక్తులకు తమ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు రేపల్లె దేవదాసు పరం జ్యోతి, వీవీ నర్సింహా, మద్దిలేటి నర్మదా,ఉప్పేర్ నర్సింహా, ఈదన్న ,వివిధ మండలాల కార్యదర్శులు ఆంజనేయులు, నర్సింహులు, ఈశ్వర్, గంగన్న, వెంకటేశ్వర్లు , సవారన్న ,మౌలాలి, మధు రఫీ, అలి, అక్బర్, వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

'అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడా రావద్దు'



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతీ ఖర్చును లెక్కించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బేరా రామ్ చౌదరి అన్నారు. శాసనసభ ఎన్నికలు దగ్గర సమీపిస్తుండడంతో ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలపై ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ చౌదరి రోజువారి అకౌంట్స్ రెండో విడత తనిఖీని పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు సమావేశ మందిరంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలు క్షుప్తంగా పరిశీలించారు. నామినేషన్లు వేసిన రోజు నుంచి గురువారం వరకు అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలను ఆ పార్టీ ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ... అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడా రావద్దు సూచించారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడాలు లేకుండా చూసుకోవాలని అకౌంట్ పరిశీలన అధికారులకు అధికారులకు సూచించారు. అభ్యర్థుల అకౌంటు పుస్తకాలు, ఓచర్లు, బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు, వారి ఏజెంట్లు అడిగిన సందే హాలను పరిశీలకులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ ప్రత్యేక అధికారి శ్యాంబాబు, సహాయ వ్యయ నోడల్ అధికారి జహంగీర్, అబ్జర్వర్ లైజన్ ఆఫీసర్ మన్సూర్ అకౌంట్స్ బృందాల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- వనపర్తి


ప్రజాస్వామ్యంలో ఓటు మనందరి హక్కు అని, దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుకు ఉందని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30న జరిగే తెలంగాణ సాధారణ ఎన్నికల నేపథ్యంలో వనపర్తిలోని ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆక్టివిటీ ద్వారా నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విస్తృతంగా స్వీప్ యాక్టివిటీ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 25న ఉదయం 10 గంటలకు వనపర్తి జిల్లా ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో నేను తప్పనిసరిగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని అందరూ అధికారులు,ఉద్యోగస్తుల తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ప్రతిజ్ఞ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఐడిఓసి అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని ఆదేశించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | నవంబర్ 25,2023 | www.navatelangana.com

గండీడ్ పీఏసీఎస్ చైర్మన్‌గావైస్ చైర్మన్ కు పదవి బాధ్యతలు

నవతెలంగాణ-గండీడ్

గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణకు శుక్రవారం బాధ్యతలు అప్పగించారు.గతంలో ఉన్న చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా శుక్రవారం డీసీసీబీ అధికారులు అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహించగా 9 మంది డైరెక్టర్లు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వ్యతిరేకంగా చేతులు లేపారు.దీంతో ఆయన చైర్మన్ గా పదవిని కోల్పోయారు. శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ గాపదవిని కోల్పోయిన తర్వాత వైస్ చైర్మన్ గా ఉన్న లక్ష్మీనారాయణకు చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రాం రెడ్డి,అశోక్ గౌడ్,రవీందర్ రెడ్డి,జంగల్ల వెంకటయ్య, సత్యనారాయణ రెడ్డి,చంద్రయ్య,దాస్య నాయక్, కొప్పుల నరసమ్మ, పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఏకమవుతున్న గ్రామాలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెగా రెడ్డి పెద్ద మందడి మండల పరిధిలోని జంగమయ్యపల్లి బలిజపల్లి ఎర్రగట్టు తాండ పామిరెడ్డిపల్లి వీరయ పల్లి గ్రామాలలో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఎర్రగడ్డ తాండ లో ప్రచారానికి వచ్చిన ఆయనకు గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి దప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం జంగమయ్యపల్లి బలిజపల్లి గ్రామాలకు చేరుకున్న ఆయనకు జంట గ్రామాల నుంచి అశేషంగా తరలివచ్చిన జనం మంగళహారతులతో డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అరాచక పాలన కొనసాగుతుందని గత 10 ఎ ల్లూగా అభివృద్ధి మూసుగులో పూర్తి అవినీతి పాలన కొనసాగిందని ప్రభుత్వ స్థలాలు దేవుని మాన్యాలు కనిపించిన గుట్టలన్ని మాయం చేశారని అభివృద్ధి పేరుతో కమిషన్లు దండుకొని సొమ్ము చేసుకున్న నాయకులు నేడు నీతులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్ పామ్ రెడ్డి పల్లి సర్పంచ్ సిద్దయ్య ముందర తండా సర్పంచి జయంతి చీకరు చెట్టు తండా సర్పంచి రాధాకృష్ణ నాయకులు శ్రీశైలం రమేష్ గౌడ్ గిరిజన నాయకులు సుభాష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులు నింపుతాం

హన్వాడ : మండలానికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు తీసుకొచ్చి మండలంలోని ప్రతి చెరువును నింపి ఎండాకాలంలో అలుగులు పారే విధంగా చర్యలు తీసుకుంటామని బిఆర్ ఎస్ అభ్యర్థి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని సల్లోనిపల్లి హన్వాడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనులు పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ ఏం చేసింది అంటే 50 నుంచి 200 వరకు పెన్షన్లు ఇచ్చిందని అన్నారు మేం అధికారంలోకి వచ్చాక 200 పింఛన్ మొదలు 3016 వరకు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి చంద్రశేఖర్ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ సర్పంచ్ లక్ష్మీనారాయణ హన్వాడ సర్పంచ్ రేవతి సత్యం ఎంపిటిసి కల్పనా మాజీ జెడ్పిటిసి నరేందర్ మన్నన్ యాదయ్య నాయకులు కొండ బాలయ్య కొండ లక్ష్మయ్య జంబులయ్య తదితరులు పాల్గొన్నారు

సహనాన్ని కోల్పోతున్న మంత్రి: కాంగ్రెస్

నవతెలంగాణ- హన్వాడ

రాష్ట్ర మంత్రి సహనాన్ని కోల్పోయి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు మన ఓటు ద్వారానే పదవి పొందిన విషయాన్ని కూడా గుర్తించడం లేదని అతను దైవాంశ సంభూతుడు అని భావిస్తున్నారని ఎద్దేవా చేశారు ఏ ఊరికి వెళితే ఆ ఊరిలో ప్రజలను తన మాటలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని భయం గుప్పెట్లో ఇప్పుడు పాలమూరు బంది అయిందని అన్నారు మంత్రి కబంధహస్తాలలో పాలమూరు తల్లడిల్లుతుందని పేర్కొన్నారు అభివృద్ధి పేరు మీద అరాచకాలు పెరిగిపోయాయని మంత్రి ఆయన తమ్ముడికి పాలమూరును ప్రజలు రాసి ఇచ్చినట్లు భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అభివృద్ధి అంటూ అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా మంత్రి ఉన్నారని ఏ భూమి కనిపించినా ఆ భూమిని ఆక్రమించి వందల ఎకరాల భూమిని ఆక్రమించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు అందిస్తామని ప్రజా సంక్షేమ కోసం నిరంతరం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్వీ వెంకటేష్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, ఆనంద్ రెడ్డి ,మాదారం బాల్ రెడ్డి ,వెంకటరెడ్డి చంద్ర నాయక్ శీను, రుక్కమ్మ, దేవేందర్, శ్రీశైలం యాదవ్ ,సంజీవరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

దక్షిణ, ఉత్తర తెలంగాణ 'బస్సుయాత్ర'

(మొదటి పేజీ తరువాయి)

వరుస వైఫల్యాల ద్వారా టీఎస్‌పిఎస్‌సి బోర్డు నిర్వాకం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు విశ్వాసం కోల్పోయారు. ఇప్పటి వరకు రాష్ట్రం వచ్చిన తర్వాత 3600 మందికి పైగా యువత, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జాబ్ కాలండర్ లేకపోవడం



వల్ల ఒకేసారి రెండు మూడుకు పైగా నోటిపికేషన్లు వస్తున్నాయి. గ్రూపు 2 కోసం ప్రకటించిన పరీక్షలను వాయిదా వేయాలని నిరసన తెలిపిన నిరుద్యోగులపై లాఠీ చార్జీ చేయించారు. ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని చెప్పవచ్చు. నిరుద్యోగ బృతి ప్రకటన చేసి ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీంతో ఐదేళ్ల కాలంలో ఒక్కో నిరూద్యోగికి ప్రభుత్వం రూ..1,74,928 లు బాకి పడింది. అందుకే తెలంగాణ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల కల్పనలో వైఫల్యం చెందడం వల్లనే ప్రభుత్వంపై చార్జీషీట్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

రాష్ట్రం కోసం పోరాడితే మాకు వచ్చిన ఉద్యోగాలేవి

రాష్ట్రాన్ని సాదించుకున్నది కేవలం నిధులు నియామకాల కోసం. కాని నియామకాల జాడే లేదు. విద్యకు ప్రతి ఏటా నిధులు తగ్గిస్తున్నారు. ఇలాగైతే మెరుగైన విద్య ఎలా లభిస్తోంది. అందుకే తెలంగాణ ప్రభుత్వంపై నిరుద్యోగలమైన మేము చార్జీ షీట్ వేస్తున్నాం.

ఇంద్రనాయక్, బస్సు యాత్ర కోఆర్డీనేటర్

బీఆర్ఎస్ చెప్పిన మాటలు నమ్మి మోస పోయాం

నేను పీజితో పాటు పిహెచ్‌డి చేసి ఐదేళ్లయ్యింది. నోటిఫికేషన్ల జాడలేదు తప్పుల తడకలతో నోటిఫికేషన్లు వేస్తున్నారు. రాష్ట్రం కోసం వేలాది మంది యువత చనిపోయారు. వారి త్యాగఫలమే నేడు తెలంగాణ వచ్చింది. అందుకే ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పటికైనా నోటిఫికేషన్లు పారదర్శకంగా వేసి ఆదుకోవాలి. లేనిచో యువత ఆగ్రహానికి గురికాక తప్పదు.

నరేష్, పిహెడి, పీజి, ఉస్మానియా

కాంగ్రెస్ అంటేనే కరెంటు కష్టాలు

- ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ మహమ్మదాబాద్

కాంగ్రెస్ అంటేనే కరెంటు కష్టాలు ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మొద్దని బిఆర్ఎస్ తోనే 24 గంటల కరెంటు రైతులకు సరఫరా అవుతుందని కాంగ్రెస్,బిజెపి పార్టీలను తరిమికొట్టాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మహమ్మదాబాద్, సంఘయపల్లి,వెంకట్ రెడ్డి పల్లి,ధర్మాపూర్, కంచింపల్లి,చిన్నయ్యపల్లి, షేక్ పల్లి,మంగంపేట్ తండా,అన్న రెడ్డి పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకే సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తుంటే,మూడు గంటల కరెంటు సరిపోతుందిని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడడం రైతులను గౌరవ పరిచినట్లని అన్నారు.కాంగ్రెస్ పరిపాలించినప్పుడు రైతులను ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ అంటేనే కష్టాలని తెలిపారు. .. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,సర్పంచ్ లు పార్వతమ్మ ,పెరికిటి వెంకట్రాంరెడ్డి, శామంతకమణి,ఆంజనేయులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి,గోవింద్ రెడ్డి,రాజేశ్వర్,అశోక్ రెడ్డి,అశోక్ గౌడ్,చిన్న హన్మయ్య ,బిరాజు,తిరుమల్ రెడ్డి,రంగయ్య, సత్తయ్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

• యువక మండలి అధ్యక్షులు



మరికల్ : మండల కేంద్రానికి ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని యువకమండలి అధ్యక్షులు రవికుమార్ అన్నారు. యువక మండలి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దినదినాన మరికల్ మండలం అభివృద్ధి చెందుతున్న మరికల్ మండలానికి ఇంటర్, డిగ్రీ కళాశాల, ఏర్పాటు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం జాబ్ మేళా, మినీ స్టేడియం, నిర్వహించాలని ప్రభుత్వ పథకాలు అరులైన వారికి దేవి విధముగా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో తపాల కార్యాలయం సొంత స్థలము ఏర్పాటు చేసి భవన నిర్మాణం నిధులు మంజూరు చేయాలని చేయాలని కోరారు. సోమవారం కూరగాయల వ్యాపారస్తులకు ఐదు రూపాయల భోజన వసతి కల్పించాలని, వంద పడక గదుల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, ఉపాధ్యక్షులు కే రవి, అంజప్ప, కోశాధికారులు శివరాజ్, వెంకటేష్ ,రాజశేఖర్, చెన్నయ్య, అనీఫ్ ,రాజు, అశోక్, పవన్, శ్రీనివాస్ గౌడ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజాసేవే లక్ష్యం : చిట్టెం సుచరిత

ఊట్కూర్ : ప్రజాసేవ చేయటమే బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి లక్ష్యమని చిట్టెం సుచరిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచ్ మజీద్ వద్ద నమాజ్ తర్వాత బయటికి వచ్చిన ముస్లింలతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెంరామ్మోహన్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ హిబాద్ తుల్ రహిమాన్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, వార్డ్‌మెంబర్ సమీ, పార్ల రహీం, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి , శివరామరాజు, జమీర్ అలీ, వెంకటేష్ గౌడ్, హోటల్ కాలిక్ ,జగదీష్ గౌడ్ , సమీ, తరుణ్ రెడ్డి , కోరం శివ, ఆసిస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



మరికల్ : మండలంలోని మద్వార్ గ్రామంలో బీఆర్ఎస్ నాయ కులు శుక్రవారంఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకా లను నారాయణపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్వార్ ఆవుల భీమరాజు, కట్టప్ప, వెంకట్ రాములు, టక్టర్ నర్సింలు, శివప్పబైండ్ల నర్సింలు, బీడీల రాములు, ఆవులచంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి



ఊట్కూర్ : కాంగ్రెస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని ఆశీర్వదించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని మంచ్ మజీద్ దగ్గర నమాజ్ అనంతరం ముస్లింలకు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి కాంగ్రెస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ రహమతుల్లా , కాంగ్రెస్ మండల నాయకులు మోహన్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి , కుర్షిద్ సాబ్, లింగం, కొక్కు శంకర్, బషీర్ సాబ్, మధు ,హస్మత్ ,షేక్ జలాల్, మొహమ్మద్‌అర్ఫత్ ,అంజత్, రియాజ్ ,ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, ఊట్కూర్ మాజీ ఉపసర్పంచ్ ఖాజా, అశోక్ , సబ్బు అబ్దుల్ రషీద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితం : మాజీ ఎంపీపీ

మల్దకల్ : తన జీవితం ప్రజాసేవకే అంకితం అని మాజీ ఎంపీపీ వై. సత్యారెడ్డి అన్నారు. మల్దకల్ మండలంంలోని బిజ్వారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తనను ఎంపీపీగా నిలబెట్టినందుకు మండల ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని మళ్లీ రాజకీ యం లోకి ప్రజాసేవ చేయాలని ముందుకు వచ్చానని తెలిపారు. బీఆంఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని పెద్ద మనసుతో ఆశీర్వదించాలని కోరారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మితే నష్టపోతామని, ప్రజా వ్యతిరేక పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగ్గిన గుణపాఠం చెప్పాలన్నారు.

బీఆర్ఎస్ హామీలకు మోసపోవద్దు

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత , కర్ణాటక సినీనటి భావన



ధరూరులో..

ధరూరు : బీఆర్ఎస్ హామీలకు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత, కర్ణాటక సినీనటి భావన అన్నారు. ధరూర్ మండల కేంద్రంలో ధరూర్, కేటీదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ ఆశీర్వాద సభకు గద్వాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,కర్ణాటక సినీనటి భావన హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీలకు అతీతంగా అని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ మాట్లాడుతూ గద్వాల ప్రజలకు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, గంజిపేట్ శంకర్, మాజీ ఎమ్మెల్యే సతీమణి గట్టు భువనేశ్వరి, మధుసూదన్ బాబు, మాజీ జెడ్పీటీసీ కర్రెన్న, ఎంపీపీ నజ్మానిస బేగం, సీపీఐ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి గోవింద్, మహానంది రెడ్డి, తిమ్మరెడ్డి, టీడీపీ గంజిపేట్ రాములు, నందిన్నె ఎంపీటీసీ గీతా, శేషాద్రి, జాకీర్, సురేష్,గట్టు కృష్ణ, పార్వతమ్మ, ప్రహ్లాద, ఆంజనేయులు, రేపల్లె కృష్ణ, చింతలకుంట గోవర్ధన్, జనార్ధన్, యర్సన్ దొడ్డి గోవింద్, మల్లయ్య, నరిసింహులు, నరేందర్‌రెడ్డి, సవరన్న, కుర్వ శ్రీనివాసులు, బోయ శ్రీను,రాములు, దేవ రాజు, దుబ్బన్న ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



గట్టులో..

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు : మండలంలోని గోర్లకన్‌దొడ్డి గ్రామానికి చెందిన 20 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితబండ్ల రాజశేఖర రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు రాజు,పెద్దన్న, కరెన్న, నర్సింహులు, పరుషరములు, జయశ్రీ, నుకన్న తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బోజన్న, వసంత్, తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం

• గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టులో..



ధరూర్‌లో..

గట్టు : కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సల్కాపురం, లింగాపురం, తుమ్మలపల్లె గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌ను గ్రామస్తులు ఘన స్వాగతం పలికి గజ మాలతో సన్మానించారు.నడిగడ్డ ప్రజల కష్టాలు తీరాలంటే గద్వాల కోట పైన బహుజన జెండా ఎగురవేయాలన్నారు. ఆత్మగౌరవం,విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాటం చేద్దామని, ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జండా ఎగురవేసి నడిగడ్డలో సుపరిపాలన అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి,పరశురాముడు, అవనిశ్రీ, వెంకట్రాములు గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్‌చ, ఆయా మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిక

ధరూర్ : మండలంలోని నర్సన్ దొడ్డి, మల్దకల్ మండలం నీలిపల్లి, గద్వాల మండలం రేపల్లె గ్రామ నాయకులు వివిధ పార్టీల నాయకులు శుక్రవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సమక్షంలో పెద్దఎత్తున నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నడిగడ్డ ప్రజలు మద్దతు తెలిపి ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్ కార్యదర్శి తిమ్మప్ప, గద్వాల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ధరూరు మండలంలోని నీలహళ్లి గ్రామంలో శుక్రవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సతీమణి గొంగళ్ల సాహితమ్మ ఇంటింటి ప్రచారంలో భాగంగాఆంజనే యస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి ప్రచారం కొనసాగించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సింహం గుర్తుతో పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. గద్వాల ప్రజలు అవ కాశం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా నాయకురాలు రేణుక యాదవ్, ధ రూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి చిన్న తిప్పన్న,గ్రామ నాయకులు జగదీష్, విజయ్,ఈస్మైల్, చిన్న ఇస్మాయిల్, చంద్రశేఖర్, మల్లేష్, గోపాల్, వీరేష్, తిరు మలేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



మరికల్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని ఎలిగెండ్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. నారాయణపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణికారెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే తీలేరులో గ్రామ సర్పంచ్ రేవతమ్మ ఆధ్వర్యంలో పచారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రేవతమ్మ మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణికారెడ్డికి ఓటేయాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాలలో వార్డ్ మెంబర్ రామకృష్ణారెడ్డి , మైనార్టీ నాయకులు వార్డ్ మెంబర్ ఘోర ఖాజా, గొల్ల రాజు, కుమ్మరి శేఖర్, అన్వర్, మహమ్మద్, ఫాజల్ ,జాకీర్,మండల అధ్యక్షులు బి వీరన్న,సూర్య మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అంజలి రెడ్డి, నారాయ ణపేట ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య , యువకమండలి ఆంజనేయులు శ్రీకాంత్ రెడ్డి , జి మల్లేష్, మహేష్, మరికల్ పట్టణ అధ్యక్షులు కె హరీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య , టైసన్ రఘు, బొంత మొగులయ్య, మల్లేష్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు జంగిడి రవి , నబిసబ్ , మాజీ సర్పంచ్ హనుమంతు, మాజీ ఉపసర్పంచ్ చిన్న బాలు, ఆనంద్ కుమార్ ,వార్డ్ మెంబర్ రామలింగప్ప, గౌనీలింగారెడ్డి, ఎల్లప్ప గౌడ్, చిన్నాయుడు, భజరప్ప ,ఎంపీటీసీ సునీత ఆంజనేయులు , హన్మిరెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్, పదిమంది వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోండి

ఉండవల్లి : మండలకేంద్రంలోని పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని స్థానికులు వెంకటేశ్వర్లు మద్దిలేటి శుక్రవారం తెలిపారు. గ్రామాల్లోనూ అపరిశుభ్రత. ప్రజల అవసరాలు మేరకు.. ఆఫీసు చుట్టూ తిరుగుతున్న పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు వచ్చేది ఎప్పుడు పోయేది విషయం కూడా తెలియని పరిస్థితి నేడు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారంరోజుల నుంచి పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మండలకేంద్రంలోనూ మేజరు గ్రామపంచాయతీ అయినా స్థానికంగా ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శి మండల కేంద్రానికి దూరంగా ఉంటూ ప్రజల కు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు తీరడం లేదని తెలిపారు. ఇప్పటివరకు ఓటర్ల స్లిప్పులు పంపిణీ పూర్తి కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండేటట్లు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ

నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

• కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రె లక్క



నవతెలంగాణ- వీపనగండ్ల

నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బ(రెలక్క అన్నారు.మండల పరిధిలోని తుంకుంట, వీపనగండ్ల, గోపాల్దిన్నె పలు గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిస్తే సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ యువకులకు ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొల్లాపూర్ లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న సందర్భంలో తనపై తన తమ్ముడిపై కొంతమంది దాడులు చేయించడం జరిగిందన్నారు. తనకు పోలీస్ రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు, పోటీ చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. మహిళనని చూడకుండా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

' ఇబ్రహీంపట్నంలో యాదయ్యను గెలిపించాలి '

నవతెలంగాణ- అచ్చంపేట



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని ఇబ్రహీంపట్నం యాచారం మండలంలోని మంథని, గౌరెల్లి తండా, కే.సి తండాలల్లో సీపీఐ(ఎం) అచ్చంపేట నియోజకవర్గ నాయకులు ఎం శంకర్ నాయక్ ప్రచారం చేశారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ ,ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి మేలు చేయకుండా వారి సొంత ఆస్తులు వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకుడు చందు నాయక్, పంతులు, మంగ్య, తదితరులు ఉన్నారు. గెలిపించాలని ఇబ్రహీంపట్నం యాచారం మండలంలోని మంథని, గౌరెల్లి తండా , కే.సి తండాలల్లో సీపీఐ(ఎం) అచ్చంపేట నియోజకవర్గ నాయకులు ఎం శంకర్ నాయక్ ప్రచారం చేశారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ ,ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి మేలు చేయకుండా వారి సొంత ఆస్తులు వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకుడు చందు నాయక్, పంతులు, మంగ్య తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్ నాయక్ పై హత్యయత్నానికి పాల్పడిన వారిని

కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- రాజాపూర్



బాలానగర్ మండలంలో నివాసం ఉంటున్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అత్యాయత్నానికి పాల్పడిన వారిపై సెక్షన్ 307 కింద కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ సేన శ్రీనివాస్ నాయక్, అతని పార్ట్నర్స్ అయినా మహేందర్ మధ్య వేరియేషన్ ఏర్పడినంతా మాత్రాన హత్యాయత్నానికి పాల్పడడం సమంజసం కాదన్నారు.గతంలో కూడా శ్రీనివాస్ నాయక్ ను లంబడ్ లంజాకొడకా అనే వల్గర్ లాంగ్వేజ్ లో మాట్లాడిన అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన యువత అధ్యక్షులు గోపి, బాలనగర్ మండల సేవాలాల్ సేన ఇంచార్జ్ భాస్కర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

'కారు గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధిని కొనసాగిద్దాం '

నవతెలంగాణ- కొల్లాపూర్



పాన్ గల్ మండలం రేమద్దుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాన్‌గల్ మండల చిరకాల స్వప్నం అయిన రామన్న గట్టు రిజర్వాయర్ కు శంకుస్థాపన చేసుకున్నాం. కారు గుర్తుకు ఓటు వేసి,వేయించి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలని ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి రేమద్దుల గ్రామాన్ని అభివృద్ధి చేశామని, అభివృద్ధిని చూసి ఓటు వేయండని తెలిపారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జ్ పసుల సుజాత నేతృత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి భీరం హర్షవర్ధన్ రెడ్డి కి మద్దతుగా వార్డు ప్రజలు ముందుకు కదిలారు. తెలంగాణ రాష్ట్రానికి గులాబీ కండువా శ్రీరామరక్ష అని కెసిఆర్ నాయకత్వం అవసరమని పసుల సుజాత వార్డు సభ్యులకు వివరించారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

జల వనరుల భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి



నవతెలంగాణ- కోస్గి

రైతులకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా..24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్‌కు మద్దతు తెలుపుదామో రైతులు ఆలోచించాలని జలవనరుల, భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సర్జ ఖాన్ పెట్, తొగాపూర్ ,నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి ,ముక్తిపాడు, ముంగిమల్ల గ్రామాలలో ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారెంటి లేని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రైతు బంధు,రైతు బీమా,కల్యాణ లక్ష్మి,కేసీఆర్ కిట్, దళిత బంధు, రైతులకు 24 గంటల విద్యుత్తు వంటి సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ప్రజలకు పార్టీలకతీతంగా అందించామన్నారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం,కేసీఆర్ బీమా,400కే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు గృహలక్ష్మి,బీసీ బంధు,దళిత బంధును అర్హులైన వారికి దశల వారీగా అందజేయనున్నామని అన్నారు.ఈ నెల 30న జరిగే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, వాయిస్ ఎంపీపీ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ

-కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల అభ్యర్థి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

రైతు భరోసా కింద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే రైతు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తామని జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని బోయిన్పల్లి, మల్లాపూర్, కొత్తూర్, వెలుగోముల, చిల్వేర్, అయ్యవారిపల్లి ,రాణి పేట, కొత్తపల్లి, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో అమలు చేసి పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. పది సంవత్సరాల నుండి గ్రామాలలో పేదల సమస్యలు తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల నియోజకవర్గం లో అన్ని గ్రామాలలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించకుండా మల్ల ఎన్నికలలో ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్మని రాబోవు రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఇంట సౌభాగ్యం కల్పిస్తామని తెలిపారు చేయిత పథకం ద్వారా వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు, చేనేత, కళ్ళు గీత కార్మికులకు 4000 రూపాయల పెన్షన్ ప్రతి రైతుకు ఎకరాకు 15000 రూపాయలు కౌలు రైతుకు 12000 పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీకి ఉచితంగా ఎలక్ట్రానిక్ స్కూటీని అందజేస్తామని, యువ వికాస్ పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్య భరోసా కార్డును ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో డప్పు వాయిద్యాలతో, మహిళలు, యువకులు బతుకమ్మలతో, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ఎంపీటీసీలు, మహ్మద్ గౌస్, నర్సింలు, రాజారెడ్డి, సర్పంచులు జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయిలు , మల్లికార్జున రెడ్డి, సత్యం గౌడ్, ప్రశాంత్ రెడ్డి, పర్వతాలు , ఉస్మాన్, బంగారు, జగన్ గౌడు,శివ, కృష్ణ యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరమైన బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎం)



మహబూబ్‌నగర్ : ప్రమాదకరమైన బీజేపీని ఓడించాలని, మతోన్మాద బీజేపీ భావాజాలాన్ని తిరస్కరించి, ప్రజాస్వామిక లౌకిక సామాజిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) జిల్లా జనరల్ బాడీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కిల్లె గోపాల్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ బడా భూస్వామ్య పెట్టుబడిదారి, మతోన్మాద బీజేపీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అదేవిధంగా బీజేపీని తుద ముట్టించాలన్నారు. సీపీఐ(ఎం) పోటీ చేస్తున్న 19 నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తున్న వామపక్ష నాయకులను, అభ్యుదయ వాదులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ప్రమాదకరమైన బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక శక్తులను కూడా ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్ ,పద్మ రాజ్ కుమార్,కడియాల మోహన్, దీప్లా నాయక్, జగన్, లక్ష్మయ్య వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ - మిడ్జిల్



గ్రామాలు అభివృద్ధి దాత ,పేదల పక్షాన నిరంతరం కృషి చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని తండ్రి గెలుపు కోసం తనయుడు స్వరన్ రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దోనూరు, వెల్గోమ్ముల గ్రామాలలో ఎంపీపీ సుదర్శన్, జడ్పి టిసి శశిరేఖ బాలు తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా కృషిచేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే అమలవు తున్నాయన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి సంక్షేమం అందించిన ఘనత జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దక్కిందని తెలిపారు. రాజకీయాలకతీతంగా జడ్చర్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్వ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సుకుమారు , యూత్ వింగ్ మండల అధ్యక్షులు పట్నం బంగారు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజు, బాబా, నాగేశ్వర్ గౌడు, అయ్యప్ప రెడ్డి, కోల రాము, దోనూరు జంగయ్య, ప్రేమ్ కుమార్, పరుశరాములు, కేశవులు, మల్లేష్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చూసి వనపర్తిని గెలిపించాలి

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

తనను ఓడించినా.. అభివృద్ధి పనులు చేపట్టి వనపర్తిని గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలంలోని పెద్దగూడెం, కడుకుంట్ల, మెంటపల్లి, రాఘవేంద్ర కాలనీ, నాచహళ్లి, సవాయిగూడెం, కిష్టగిరి, పెద్ద గూడెం తండా, చందాపూర్, దత్తాయిపల్లి, దత్తాయిపల్లి తండా, అంజనగిరి గ్రామాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఓడిపోయినా కూడా పనులు చేసిన ఏకైక వ్యక్తి ఎవరంటే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చిన్నారెడ్డి మీద 2014 లో 4 వేలతో ఓడిపోయినా ఆ తర్వాత నేను చేసిన పనులను చూసి 2018 ఎన్నికల్లో అదే చిన్నారెడ్డి మీద 52 వేల మెజారిటీ తో గెలిపించారన్నారు. తాను చేసేదే చెబుతానని, చెప్పింది చేస్తానని, జూటా మాటలు చెప్పడం తనకు రాదని మంత్రి చెప్పారు. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రంలో బతుకు దెరువు మీద సుస్థిరం చేశామన్నారు. ఇప్పటి వరకు సాగునీరు,తాగునీరు, విద్యవైద్యం, రహదారులు, ఉపాధికల్పన వంటి వాటిపై పెట్టుబడులు పెట్టామన్నారు. ఇప్పుడు ప్రజల సంక్షేమంపై మరింత దృష్టి పెట్టామన్నారు. నీళ్లిచ్చి, కరెంట్ ఇచ్చి, రైతుబంధు ఇచ్చి, పండిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం నిలిచిందన్నారు. 5 ఏండ్లకు గతంలో 50 సిఎం సహాయ నిధి చెక్కులు వస్తే గగనం అన్నారు. కానీ నియోజకవర్గం పరిధిలో గడిచిన 5 ఏండ్లలో 17 వేలు సిఎం సహాయ నిధి చెక్కులు బాధితులకు అందించానన్నారు. ఆఖరి 10 సంవత్సరాల్లో కాంగ్రెస్ హయాంలో 24 వేల ఉద్యోగాలు ఇచ్చారని, తెలంగాణ ఏర్పాటు అయిన ఆంధ్ర, తెలంగాణ ఉద్యోగుల విభజన పంచాయతీ తెంపడానికి రెండేళ్లు పట్టిందన్నారు. మిగిలిన 7 ఏండ్ల కాలంలో 1 లక్ష 62 వేలు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. నోటిఫికేషన్లు వేసామన్నారు. 6.50 లక్షల మంది కంప్యూటర్ ఉద్యోగాలు, 16 లక్షల మందికి పారిశ్రామిక రంగాల్లో ఉపాధి వచ్చిందన్నారు. దీని మీద మాట్లాడే దమ్ము ఎవరికీ లేదన్నారు. రాష్ట్ర జనాభా 4 కోట్లు అని, అందులో వ్యవసాయం రంగం మీద 2.50 కోట్ల మందికి ఉపాధి వచ్చిందన్నారు. పేదరికం లో ఉండే మహిళలకు రూ 3 వేలు సౌభాగ్యలక్ష్మి, భూమి లేని వారికి కూడా కేసిఆర్ బీమా పథకంను రైతు బీమా తరహాలో అందచేస్తామన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధర కేంద్రం చేతిలో ఉంటుందన్నారు. అది పెరగడమే తప్ప తగ్గడం లేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీ భరించి రూ 400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కంప్యూటర్ సైన్స్ చదుకున్న వారి కోసం రూ 22 కోట్లతో వనపర్తి జిల్లా కేంద్రం లో ఐటి టవర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవిష్యత్తు లో హైదరాబాద్ కు వెళ్లకుండా వనపర్తి లోనే ఉపాధి దొరుకుతుందన్నారు. దీనితో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. పెద్ద విద్యావంతుడు కాంగ్రెస్ అంటే చిన్నారెడ్డి, చిన్నరెడ్డి అంటే కాంగ్రెస్ అని నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికి తెలుసన్నారు. అలాంటి చిన్నారెడ్డి కి ఢిల్లీ కి పిలిపించి ఇచ్చిన టికెట్ కు గ్యారంటీ లేదని, వాళ్లు ఇచ్చే 6 గ్యారంటీల పరిస్థితి ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. 100 జాకీలు పెట్టినా లేవని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వృధా అవుతుందన్నారు. కళాశాలలు కావాలంటే గతంలో ధర్నాలు చేసిన సందర్భాలు ఉండేవన్నారు. తెలంగాణ ఏర్పాటుకు కాకముందు 3 మెడికల్ కళాశాలలు ఉండేవని, తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయగా ముందు వరుసలో వనపర్తికి తీసుకొచ్చానన్నారు. ఇంజనీరింగ్ రాష్టంలో 4 ఉండేవని, 5వది వనపర్తిలో ఏర్పాటు చేశానని తెలిపారు. ఇలా ఎన్నో విద్యాసంస్థలను జిల్లా ఏర్పాటు చేయడం వల్లనే సాధ్యం అయిందన్నారు..ఎన్నికల ప్రచారంలో మంత్రి వెంట జిల్లా శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, సింగిల్ విండో డైరెక్టర్లు వెంకట్రావు, మధుసూదన్ రెడ్డి, జిల్లా సమన్వయ కర్త రాములు యాదవ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

ఖిల్లా ఘనపురం మండలానికి చెందిన ఓలియా దాసరి సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ద రాములు ఆధ్వర్యంలో వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో 30 మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు

• కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు మేలని, బీజేపీ అభ్యర్థి ఆచారి దొంగ ఏడుపులతో నియోజకవర్గ ప్రజలను మభ్యపెడు తున్నాడని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని తర్నికల్, తర్నికల్ తాండ లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి ప్రతి అసెంబ్లీ ఎన్నికలల్లో దొంగ ఏడుపుతో ప్రజలను మాయ చేసి గెలవాలని చూసిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ప్రజలు అభివృద్ధి గురించి ఆలోచిస్తున్నారని ఆయన ఏడుపు చూసి మోసపోయే



పరిస్థితిలో లేరని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంటే నియోజకవర్గానికి బిజెపి ద్వారా ఎలాంటి అభివృద్ధి జరగలేదని అలాంటి వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు నియోజక వర్గ ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యారంగంలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలబెడతానని ఆయన అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి మాయమాటలు నమ్మి మోసపోతే నియోజకవర్గం అభివృద్ధి విషయంలో మరింత వెనుకబడి పోతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఆడ కూతురు పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కిందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పై అధికార పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించడానికి ఎంతో కృషి చేశానని ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసునని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం జరిగిందని, ఆస్తులు సంపాదించడానికి కాదని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే ప్రజలకు సేవకునిగా పనిచేస్తానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో నగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, స్థానిక ఎంపీటీసీ పవన్ కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలి : డా. ఫర్నికా రెడ్డి





నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పర్ణికా రెడ్డి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వార్డులలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఒకటో నెంబర్ పై చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మొదటి నంబరు మొదటి స్థానంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రార్థించారు. వార్డులలో డాక్టర్ ఫర్నికా రెడ్డి కి ప్రజలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు వివరించారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అనేది మీ ముంగిట ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణలో ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతినెల 2500 రూపాయలు మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ప్రతి ఏటా 15 వేల రూపాయలు, విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా కార్డు ప్రతి కుటుంబానికి 200 వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను డాక్టర్ పర్నికా రెడ్డి ని గెలిపించాలని కోరారు. డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం సుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో శుక్రవారం వివిధ మండలాల నుండి అనేకమంది వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కుంభం శివకుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అందరం కలిసికట్టుగా పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీని పర్నికా రెడ్డిని గెలిపిద్దామని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను తరిమి కొట్టండి : ఎస్ఆర్ రెడ్డి





నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

ఈనెల 30వ తేదీన సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి మరియు వివిధ వార్డ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని స్కీములే ఉంటాయని కాంగ్రెస్ లో అన్ని స్కాములే ఉంటాయని అన్నారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే మనం ఎక్కిన చెట్టు కొమ్మని మనమే నరుకోవడం లాంటిదని అన్నారు. గత 60 సంవత్సరాల నుండి అభివృద్ధి కాని పనులను బిఆర్ఎస్ ప్రభుత్వము తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ పనులు చేసిందని అన్నారు.నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి కార్నర్ రోడ్ షో నిర్వహించారు. రోడ్షల్లో ప్రజలు తండోపతండాలుగా పాల్గొని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం కనుకుర్తి గ్రామంలో పాల్గొని గ్రామ ప్రజలకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలల లోపే గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముచ్చటగా మూడోసారి నన్ను రాజేందర్ రెడ్డిని ఎన్నుకుంటే మీకు ఎంతో మీ గ్రామానికి అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతుండగా ప్రజలు అర్షద్వానాలు చేశారు. కాంగ్రెస్ ను నమ్మకూడదని అందులో ఎవరు ముఖ్యమంత్రి అవుతారో వారికి తెలియదని కాంగ్రెస్ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. శుక్రవారం పేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ముస్లిం సోదరులు శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థన (నమాజ్) అనంతరం మసీదుల దగ్గర ఎస్ఆర్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు ముస్లిం సోదరులను కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ముస్లిం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తల పాట్లు..





నవ తెలంగాణ- వెల్దండ

అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఉద్దేశంతో కార్యకర్తలు గ్రామాలలో వినూత్న రీతులలో తమ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామంలో శుక్రవారం కల్వకుర్తి బీ ఆర్ యస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా గ్రామ బీఆర్ఎస్ నాయకులు గండి కోట రాజు గ్రామ నాయకులతో కలిసి ఇటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ రైతు పశువుల పాకలో పశువుల పేడ తీసి వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు.

ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన కాలా శ్రీశైలం, మేకల గణేష్ బాబు, బొల్లె స్వామి, వెన్నచర్ల గ్రామానికి చెందిన విష్ణు, ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరిని ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ పి.శ్రీనివాస్ యాదవ్, నక్కలపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరం సుదర్శన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పదర : మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్‌కి రాజీనామా చేసి శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జబ్బు శివరాం, అంజిల ఆధ్వర్యంలో అచ్చంపేట అసెంబ్లీ ఎమ్మె ల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు గెలుపుకు తనవంతు సోషల్ మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దపల్లి విద్యార్థులు



తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు అంజలి, శ్రీవాణి శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు బచ్చన్నలు తెలిపారు. ప్రతిభ సాధించి రాష్ట్రస్థా యికి ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్ శ్రీనివా సులను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అనసూయ సుధాకర్, ప్రజా ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వంగూరు : సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగో లు చేస్తామని సీఈవో విష్ణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మద్దతు ధర కల్పించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఏ-గ్రేడ్ రకం రూ.2203 బి-గ్రేడ్ రకానికి రూ.2083 చెల్లింస్తామన్నారు. శుక్రవారం రంగాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్లు సీఈ వో తెలిపారు. కావున రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించు టకు దళారులను ఆశ్రయించకుండా సహకార సంఘం ఆధ్వర్యం లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని సూచించారు.

విద్యార్థులకు వైద్య శిబిరం

నవతెలంగాణ-వెల్దండ

మండలం గుండాల సమీపంలోని ఏకలవ్య పాఠ శాలలో శనివారం వెల్దండ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థు లకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప, డాక్టర్ పవన్ కుమార్ విద్యా ర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందుల అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, పిహెచ్ఎన్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, మధు, ఏఎన్ఎం జాంగిర్బీ, ఆశ వర్కర్ సుజాత పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్





నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ముమ్మ రంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా మరోసారి మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వ హించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలను కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపీటీసీలు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, భాషమౌని రాములు, చిన్న నరసింహ, బాబు, బన్నె రాములు టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యం, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్ రెడ్డిని రెండోసారిగా గెలిపించుకోవాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గణేష్ రావు అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని ముష్టిపల్లి గ్రామంలో ఆయన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని జొన్నలగూడ గ్రామంలో సర్పంచ్ ఇందిరా రవి నాయక్ ఆధ్వర్యంలో, సాతాపూర్‌లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, వెన్నచర్లలో మాజీ సర్పంచ్ పవన్‌కుమార్ శర్మ, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, దేవుని తిరుమలాపూర్‌లో ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పిల్లి యాదగిరి, గంట్రావుపల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చీర్ల కృష్ణయ్య, బాబురావు, యువ నాయకులు గుంటి శేఖర్, ఎల్లోజుల అరవింద ఆచారి, చిన్న కొత్తపల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, సాయి ప్రకాష్, అడ్వకేట్ జలంధర్, కల్వకోల్‌లో గ్రామ పార్టీ అధ్యక్షుడు బంట్రోత్ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటస్వామి, కాంట్రాక్టర్ శ్రీనివాసులు, ఆదిరాలలో సర్పంచ్ భాగ్యమ్మ, కురుమయ్య, మరికల్‌లో సర్పంచ్ కృష్ణవేణి రాముడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

తాడూరు : మండల పరిధిలోని నాగదేవుపల్లి గ్రామం లో బీఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధావరెడ్డి, రాజేందర్‌రెడ్డి, పరశు రామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం







నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి


పేదలకు మేలు జరగాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే సాధ్యమవుతుందని, అలాగే ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీరుతుందని మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, ఎంపీటీసీ ఆంజ నేయులు, నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణారావును గెలిపించాలని గ్రామంలో ఇంటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. అలాగే మండల పరిధిలోని మారేడుమాన్ దిన్నే గ్రామంలో జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, గంట్రావుపల్లిలో సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మణరావు, చిన్న కార్పాములలో సింగిల్విండో అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, దేవుని తిరుమలాపూర్‌లో సర్పంచ్ సత్యం, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, చంద్రకల్‌లో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, అవి గాయకుడు ఎదుర పలి కాశన్న, జొన్నల బగుడాలో మాజీ ఎంపీటీసీ బద్య నాయక్, సాతాపూర్‌లో సీనియర్ నాయకులు గోపాల్ రావు, శివ రావు, నాయనపల్లిలో సర్పంచ్ పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్రబండ తండాలో సర్పంచ్ రాంలాల్ నాయక్, చిన్నపురాపల్లిలో సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటస్వామి ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

తాడూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మల్లయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, సీపీఐ బలపరిచిన కూచుకుల రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్‌ను గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఆస్పరి మల్లేష్, అనుపటి సత్యం, మంజు, గడ్డం రవి, వెంకటస్వామి, భవాని, సైదులు, శేఖర్ పాల్గొన్నారు.

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించుకొని వెనుకబడిన గిరిజన తండాలను అభివృద్ధి చేసుకుందామని నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని శంకర్ కొండ, గన్యబాగు తండా, సంద్రల గడ్డ తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకి ఓటు వేసి మన అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్ర మంలో సర్పంచ్, నాయకులు నారాయణ, రవీందర్, విజయ్, గొప్య, శ్రీను, రాజు, ఘన్సీరం, పాండు, రాములు, చందు, కాంగ్రెస్ మండల నాయకులు, పాల్గొన్నారు.

తెలకపల్లి : కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకు లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మండల నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గెలిపించుకుందాం : ఎంపీపీ



పెద్దకొత్తపల్లి : సీఎం కేసీఆర్, కుటుంబ పాలన, నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలుపుకునేందుకు తెలంగాణ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు రజక సంఘం, రజకులు అధిక సంఖ్యలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అదేవిధంగా నక్కలపల్లి గ్రామానికి చెందిన యువకులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల యువతి యువకులు, పెద్దలు మహిళలు అందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడాలని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేసి కెసిఆర్ నిరంకుశ పాలనకు ముగింపు పలికేందుకు ముందుకు రావాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాలస్వామి, నక్కలపల్లి ఉప సర్పంచ్ మేకల మల్లేష్, సీనియర్ నాయకులు వీరం సుదర్శన్ రెడ్డి, కాల స్వామి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

ఘణపురం రూట్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభం

నవతెలంగాణ-వనపర్తి



వనపర్తి నుండి ఘణపురం-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ బస్సులను డిపో మేనేజర్ వేణుగోపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిఎస్‌ఆర్టిసి వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ చాలాకాలం నుండి ప్రయాణికులు ఘణపురం ద్వారా మహబూబ్‌నగర్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపమని విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల కోరిక మేరకు ప్రతిరోజు వనపర్తి నుండి ఉదయం 6-30 గంటలకు, 7-30, 8-15, 9-30, 10-45, 11-15, 13-20, 14-15, 14-30, 17-00, 17-45, 18-00, మూడు బస్సులను మహబూబ్‌నగర్ నుండి ఉదయం 8-15గంటలకు, 9-15, 9-45, 11-30, 12-30, 12-45, 15-15, 16-15, 18-45, 19-00, 19-30 ఈ టైంలో బస్సులు తిరుగుతాయని తెలిపారు. కావున ప్రయాణికులు ఎక్స్‌ప్రెస్ బస్సుల సేవలన్ను వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీ పట్టణాలలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ మాడల్ ఈవీఎం ద్వారా చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా నాయకుడు మొగిలి గంగాధర్ గౌడ్ ,వివిధ వార్డులలోనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అమరచింత పట్టణంలో వివిధ వార్డుల్లో తిరుగుతూ మాడల్ ఇవియెం ద్వారా కాంగ్రెస్ చేత గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆరుణ్ కుమార్, ఎస్సి సెల్ నాయకులు ప్రకాష్, యువజన సంఘ నాయకులు శ్యామ్, నరేష్, వంశి, శరత్, లక్ష్మణ్ సవరన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులతో మెగా రెడ్డి..

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడిమేగారెడ్డి పలు మసీదులలో ముస్లిం సోదరులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన నేటి సమాజం మార్పు కోరుకుంటుందని నీతివంతమైన పాలన అందించాలంటే అది కాంగ్రెస్‌కే సాధ్యమని, నాకు అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

పోటా పోటీగా ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు తమ పార్టీ గుర్తులను చూపెడుతూ ఓటు వేయాలని ఇరుపార్టీ నాయకులు పోటాపోటీగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పెద్ద మసీద్ దగ్గర ఇరువురు గుర్తులను చూపిస్తూ గట్టిగా చెప్పడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడిన ఇరువురు సంయమనం పాటించడంతో ప్రచారాలు కొనసాగించారు. పట్టణంలోని చిన్న మసీదు, పెద్ద మసీద్, మరియు నూర్ మసీదుల దగ్గర వివిధ పార్టీల వారు ప్రచారం కొనసాగించారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు జానకి రాములు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అమరచింత పట్టణం నందు టిపిసిసి కలుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ మసీద్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నుండి ప్రచారం కొనసాగించారు .ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు నాగరాజు గౌడ్ ని సన్మానించారు.

అభ్యాసన సామర్థ్యాలను పెంచాలి

- **ఉన్నతి ప్రోగ్రాంను పరిశీలించిన రాష్ట్ర మానిటరింగ్ అధికారి శ్రీనివాసులు**

నవతెలంగాణ- పెబ్బేరు

విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని విద్యా శాఖ రాష్ట్ర మానిటరింగ్ అధికారి శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం పెబ్బేరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నతి ప్రోగ్రాంను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం ప్రవేశ పెట్టిన ఉన్నతి ప్రోగ్రాం సత్ ఫలితాలు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర మానిటరింగ్ టీం శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విజిట్ చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నరహరి, ఎస్‌సీఈ ఆర్‌టి రాష్ట్ర మానిటరింగ్ అధికారులు శ్రీనివాసులు, చంద్రశేఖర్‌లు విద్యార్థులలో కలిగిన కనీస సామర్థ్యాలను, విద్యార్థుల ప్రాక్టీస్ పేపర్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని బోధనాంశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుకొసం సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యాయులు మద్దిలేటి, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి, అరుణ, శ్రీవిద్య, పుష్ప కుమారి, జ్ఞానలక్ష్మీ, బాలరాజు, బీసన్న, నాగేంద్రం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



తెలంగాణ- వీపనగండ్ల

మిర్యాలగూడ సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి, జూలకంటి రంగన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసే ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నీ చట్టసభలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. పేదల జీవితాలు బతుకులు మారాలంటే అసెంబ్లీలో సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం ఉండాలని సూచించారు. అసెంబ్లీలో సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలు ఉంటే పేద ప్రజలకు ఉపయోగపడే చట్టాలను, సంక్షేమ పథకాలను, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పానగల్లు మండలం సీపీఐ(ఎం) నాయకులు సూర్యవంశం రాము, నాయకులు అది, సాయిలీల, మిర్యాలగూడ నియోజకవర్గ సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు లేదు : రాచాల

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మెగా రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచాల యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్లలో ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలతో ఎన్నికై మంత్రి పదవి పొందిన నిరంజన్ రెడ్డి అభివృద్ధి పేరిట అభివృద్ధికి అరాచాలకు పాల్పడ్డారని దేవాదాయ భూములను పెబ్బేరు సంత భూమితో పాటు కృష్ణా నదిని సైతం ఆక్రమించారని ఆయన ఆరోపించారు. మీడియాను తీసుకెళ్తానని ప్రగల్బాలు పలికిన మంత్రి నేటి వరకు ఎందుకు తీసుకెళ్లలేదని ఆయన ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డను అడ్డం పెట్టుకొని సబ్సిడీలు కాంట్రాక్టులు అక్రమాస్తులు కూడబెట్టుకున్న మంత్రి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. నర్సింగ్ కళాశాలను భగీరథ ఫంక్షన్ హాల్‌లో బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాలను కోళ్ల ఫామ్‌లో నిర్వహించడం అభివృద్ధినా ఆయన ప్రశ్నించారు. అవినీతి అరాచక మంత్రికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. నిరుద్యోగులను అవహేళన చేసి మాట్లాడిన మంత్రికి ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని నిరుద్యోగులను చేసి మాట్లాడిన మంత్రి డిసెంబర్ 3న హమాలీ సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఖాళీ చేయకుండా ఉన్నారని అధికారిక వాహనాలను ప్రచారానికి వాడుకుంటున్నారని, దీనిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచిత్రంగా ఉందన్నారు. ప్రజలు కట్టిన పనుల ద్వారా జీతాలు తీసుకుంటున్న నాయకులు నాయకుడు చెప్పినట్లు పనిచేయడం సిగ్గుచేటని, కలెక్టర్‌కు ఎన్నిసార్ల ఫిర్యాదులు సమర్పించిన పట్టించుకోవట్లేదని కలెక్టర్ సైతం అయ్యారని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంజన్న యాదవ్ మురళీధర్ గౌడ్ టైలర్ కృష్ణ తిరుపతి యాదవ్ ఎడవల్లి భాస్కర్ సత్తయ్య రమేష్ నాయక్ కిషన్ వెంకటేష్ యాదవ్ రంగాదాస్ గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల అభివృద్ధి : కాంగ్రెస్

వీపనగండ్ల : కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల అభివృద్ధి సాధ్యమని మాజీ మండల రైతు బంధు అద్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య, మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, వావిలాల మదన్ మోహన్ రావు, వెంకట రాజయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు తూముకుంట, సంగి నేనిపల్లి, బొల్లారం, వల్లభాపురం, కల్వరాల , పుల్గర్ చర్ల , గోవర్ధనగిరి గ్రామాలలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెంటయ్య, నాయకులు కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి , చుక్కా కరుణాకర్, ఎస్ రవీందర్ రెడ్డి కావాలి మహేష్, వైయస్ వెంకటయ్య, అఖిల్ వెంకటేష్, నరసింహ, మీసాల మోహన్, చిన్నారెడ్డి, చిన్నపాగ మౌలాలి, రాంబాబు నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి : సురేందర్ రెడ్డి

వీపనగండ్ల : అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టడం అని బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పుల్గర్ చర్ల, కల్వరాల, గోవర్ధనగిరి, గోపాల్దిన్నె, రంగవరం, తూముకుంట, వల్లభాపురం, బొల్లారం, సంపత్ రావు పల్లి పలు గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎత్తం బాలస్వామి, చాకలి సత్యం, ఎండి సర్దార్, వేణు మాధవరెడ్డి, దామోదర్ రెడ్డి, సాయిరాం, సత్యనారాయణ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయి బాబా గోపాల్ దీన్నే సర్పంచ్ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు



పోస్టల్ బ్యాలెట్లు పంపిణీ చేయాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబగద్వాల : జిల్లాలో ఎన్నికల సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లను త్వరగా పంపిణీ చేయాలని ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పంపిణీ అధికారికి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ఐడీఓసీ కార్యాల యంలో పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది పంపిణీ గదిని కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. జోగులాంబ గద్వాల్‌లో ఇతర జిల్లాలకు చెందిన ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లు సకాలంలో పంపిణీ చేయాలని ఆదేశించారు. గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌లు మొత్తం 1640,అలంపూర్ నియోజక వర్గా నికి కేటాయించిన ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్లు మొత్తం 1424 ఉన్నాయని, వీటిని సకాలంలో పంపిణీ చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. డీఎలోపేట వెంకటరెడ్డి,కేటీదొడ్డితహసీల్దార్‌సరితారాణి సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

• కాంగ్రెస్‌లో చేరిన అబ్రహం



అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న అబ్రహం శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి, నియోజకవర్గంలోని తదితర నేతలతో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అబ్రహం 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ పై 44 వేల 679 ఓట్ల మెజార్టీతో విజ యం సాధించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు 119 స్థానాలకు గాను 115 స్థానాలకు మొదటి జాబిత అభ్యర్థులను ప్రకటించారు. అలంపూర్ నియోజక వర్గం అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వీఎం అబ్రహం పేరును ప్రకటించారు. అబ్రహంకు బి -ఫారం ఇవ్వరాదంటూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వర్గం వ్యతిరేకించడంతో అబ్రహంకు బీ- ఫారం దక్కలేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన పుల్లూరు గ్రామానికి చెందిన విజయు డికి బీఫారం దక్కింది. తనకు బీ ఫారం దక్కక పోవడంతో రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. నియోజవర్గ అభివృద్ధి, కార్యకర్తల సూచనల మేరకు కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్టు అబ్రహం వెల్లడించారు. అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్‌ని గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మల్లకల్ : మండలంలోని చర్ల గార్లపాడులోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్లకల్ మండలంలోని చెర్ల గార్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు విష్ణు ,నరసింహులు, చిన్న బేసన్న , దోలు నరేష్ ,రాముడు, రాము , దస్తగిరి , కుమ్మరి నర్సింహులు, తిమ్మప్ప , వీర నరసింహులు, కుమ్మరి శంకర్ , తిమ్మప్ప, గుణితిమప్ప , గుడిస్వామి , చిన్న బ్రహ్మ శివన్న ,నరసింహులు వీరేష్‌లతో పాటు మరో 35 మంది గులాబీ గూటికి చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీ ఆర్‌ని, ఎమ్మెల్యేగా తనను కారు గుర్తుపై ఓటేసి గెలిపిం చాలని కో రారు. కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు,బీఆర్ఎస్ నాయకులు జయన్న ప్రభాకర్ రెడ్డి, పరశురాముడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

• ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్, మిథిలేష్ మిశ్రా



కందనూలు : జిల్లా పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్, మిథిలేష్ మిశ్రాలు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు ఓటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ స్వేచ్ఛగా, సజావుగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉండాలన్నారు. జిల్లాలోని 210 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు ను ఎన్నికల సంఘం నియమించిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ నిర్వహణ, అలాగే మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. 29వ రోజునే మికు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ముందుగా పోలింగ్ కేంద్రాల మౌలిక వసతులను పరిశీలన చేయాలని సూచించారు. 30న పోలింగ్ రోజు ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రక్రియ నుంచి పూర్తి సాయి పోలింగ్ పూర్తయ్యేవరకు సూక్ష్మస్థా యిలో పరిశీలన చేసిన అంశాలను అనెక్సర్ 28 లో నమో దు చేసి అదే రోజు రాత్రి రిసీవింగ్ సెంటర్లో నేరుగా జనరల్ అబ్జర్వర్‌కు అంద జేయాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7 గంటలకే ప్రారంభం కావాలని ఏదైనా కారణా లతో ఉదయం 8 గంటల వరకు కూడా వెంటనే తమకు తెలియ పరచాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకుంటే అట్టి పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాల్సి ఉంటుం దన్నారు. మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలను అవగాహన కల్పించారు. కొల్లాపూర్ అచ్చంపేట నియోజక వర్గాల మరో సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడా నికి నియమించడం జరుగుతుందని, బూత్‌లో ప్రతి అంశాన్ని పరిశీలించాలని సూచించారు.పీ.ఓ డైరీ లో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా పరిశీలన చేయాలని, ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరైనది లేనిది చూడాలని అన్నారు. ముఖ్యంగా ఈవీఎంలు సరిగా అనుసంధానం చేశారా.. మాక్ పోలింగ్ తర్వాత క్లియర్ బటన్ నొక్కరా లేదా పరిశీలన చేయాలని సూచించారు. ఓటర్ ఐడీ కార్డుల తో వచ్చి ఓటు వేస్తున్నారా పరిశీలన చేయాలని అన్నారు. ఈవీఎంలు పద్ధతి ప్రకారంగా సీల్ చేసారా లేదా చూడాలన్నారు. 17ఏ సరిగా రాస్తున్నారా .. 17-సీ ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించబడినవా లేదా పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఈవీఎంల నిర్వహణ పనితీరుపై ఈవీఎం ట్రైనర్ రాఘవేందర్ శిక్షణ ఇచ్చారు. సమావేశంలో శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేతల ప్రభుత్వం

• జనంపల్లి అనిరుద్ రెడ్డి



ఊరుకొండ : కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి,రాచాలపల్లి, మాదారం, గుడిగానిపల్లి, రేవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు వీరెడ్డి పర్వత్ రెడ్డి, గంగాపురం విజయమ్మ ధ్యాప నిఖిల్ రెడ్డి, రజిత కృష్ణయ్యల అధ్యక్షతన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ధరణి పేరుతో భూకబ్జాలు, అవినీతి అక్రమాలు, కాంగ్రెస్ పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, దేవాలయ భూములు, కబ్జా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే ఇకముందు కూడా ప్రజల భూములు ఇండ్లు, స్థలాలు దౌర్జన్యంగా లాక్కుంటారని అన్నారు. దేవాలయంలో హుండీ ఆదాయం సైతం కొల్లగొడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో దౌర్జన్యాలు దోపిడీలు రౌడీయిజం పెట్రేగుతుందని గుర్తు చేశారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికి తప్పుడు కాగితాలు చూయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యాయని మరింత ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి ప్రారంభాలు చేసి వదిలివేసిన ప్రతి పనిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జనంపల్లి అనిరుద్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు బోనాలు, బతుకమ్మలు, నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, రబ్బాని, తిరుపతి రెడ్డి, దెయ్యాల యాదయ్య, జంగయ్య, రమేష్ నాయక్, అయ్యూబ్ పాషా, వీరస్వామి, శ్యాంసుందర్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, సత్యం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోపి నాయక్, సమ్మి, విజయుడు, మనోహర్ రెడ్డి, బంగారయ్య, పాతర్ల తిరుపతయ్య, శివలీల రాజు, జగదీష్, గని, రఫీక్, ఆరిఫ్, భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు, మహిళలు, చిన్నారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం, నియోజకవర్గంలోని ముస్లిం సోదరులంతా బీఆర్ ఎస్ పార్టీకి అండగా నిలవా లని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు మజీద్ల వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముస్లిం సోదరులను కలిసి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉందని, ముస్లింలకు అండగా నిలిచిన పార్టీని, ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల వసతులతో షాదీఖానాల నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాత మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా రూ లక్ష 116 లను అందచేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. మంత్రి వెంట మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ..నాలుగు పాఠశాలలు ఎంపిక

కందనూలు : జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో 72పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు రిపోర్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం మనందరి బాధ్యతని ,దాని కొరకు ప్రకృతిని అర్థం చేసుకొని ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులందరపై ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులు తమ తమ ప్రాజెక్టులను వివరించారు. ముగింపు సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందని అన్నారు. మొత్తం ప్రాజెక్టుల నుండి నాలుగు ప్రాజెక్టు



రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్ ,అకాడమీ కో ఆర్డినేటర్ సురేష్ బాబు, జడ్జీలుగా నాగరాజు, అరుం ధతి, శిరీష, రా ములు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.